# గాలిపటాలు ఎగురవేస్తూ ప్రమాదవశాత్తు బాలుడు మృతి

### ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన

**పటాన్‌చెరు, జనవరి 18, ప్రభాతవార్త:** గాలిపటాలు ఎగరవేస్తే ప్రమాదవశాత్తు విద్యుత్ వైర్లకు తగిలి 12 సంవత్సరాల బాలుడు మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం ఐడిఎ బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని రిషి అనే 12 సంవత్సరాల బాలుడు మంగళవారం 5 గంటల సమయంలో గాలిపటాలు ఎగురవేస్తుండగా ఇంటికి ఆనుకొని ఉన్న 11 కేవీ విద్యుత్ వైర్లకు గాలిపటం చిక్కడంతో దారం ద్వారా వెలికి తీసే ప్రయత్నంలో బాలుడు ఒక్కసారిగా వైర్లకు అనడంతో ప్రమాదవశాత్తు మృతిచెందాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# చింతా ప్రభాకర్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు

**సదాశివపేట, జనవరి 18, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతాప్రభాకర్‌ను స్వగృహంలో కలిసి రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మునిపల్లి మండల మాజీ ఎంపిపి శివచంద్రకుమార్‌పాటిల్, వీరశైవ లింగాయత్ సమాజం రాష్ట్ర నాయకులు సులగంటి సిద్దేశ్వర్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.



చింత ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు



విలేకరులతో మాట్లాడుతున్న దృశ్యం

### ఆరాధన ఉత్సవాలకు

# ముర్షద్‌గడ్డ దర్గా ముస్తాబు

### 21 నుంచి 23 వరకు ఉర్సె షరీఫ్ ఉత్సవాలు

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మతసామరస్యానికి ప్రతీకగా చిష్తీయా పీఠం ఆధ్వర్యంలో ఈనెల 21 నుంచి 23 వరకు జిల్లా కేంద్రంలోని ముర్షద్‌గడ్డ దరాలో నిర్వహించే ఉర్సే షరీఫ్ ఉత్సవాలకు ముస్తాబైంది. మూడు రోజుల పాటు నిర్వహించే 42వ ఉర్సె షరీఫ్, 27వ అరాధాన ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా యోగీశ్వరులు దాసుడైన అశ్రమ పీఠాధిపతి శ్రీ సద్గురు ఖాజా మహమ్మద్ హాకీం షరీఫ్ చిష్తీ బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రతియేటా జనవరి నెలలో మాఘ అమావాస్య మొదలు కాగానే మూడు రోజుల పాటు దర్గా ఉర్సె ఉత్సవాలను నిర్వహిస్తామన్నారు. 1952లో అశ్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దర్గాలోని మత గురువుల సమాధులను భక్తులు దరి ్శంచుకొని మొక్కులు చెల్లించుకుంటారని తెలిపారు. ఈనెల 21న ఉదయం 10 గంటలకు యోగీశ్వరుల సమాధి పవిత్ర స్నానము, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు రసభరిత ఖవ్వాలి, ఊరేగింపు, రాత్రి 2 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు వేద జ్ఞానామృత ఖవ్వాలి నిర్వహించడం జరుగుతుందన్నారు. 22న దీపాలంకరణ, రాత్రి 8 గంటల నుంచి వేద జ్ఞానామృత ఖవ్వాలి, భజన, 23న ఉదయం 9 గంటలకు పవిత్ర ఖురాన్ పఠనము,వేదాంత హారతి, ఖవ్వాలి, భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులకు మూడు రోజుల పాటు అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. దర్గా ఉర్సె ఉత్సవాలకు తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, అంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి భక్తులు కులమతాలకు అతీతంగా తరలివస్తారని తెలిపారు. ఉర్సె ఉత్సవాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పీఠాధిపతులు తదితరులు పాల్గొంటారని వివరించారు. అనంతరం క్యాలెండర్ అవిష్కరించారు. సమావేశంలో ఫాజిలి, నాయబి, మిర్జాయి ఖలందరి, నాయబ్ ప్రభు చిష్తీ, సాబేర్ చిష్తీ, ఫైజొద్దీన్ చిష్తీ, అబ్దుల్‌లొద్దీన్, హాకీం షరిఫ్ చిష్తీ, నాయబ్ రెడ్డి చిష్తీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శంభు దేవాలయ బ్రహోత్సవాలు



ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

**కొండపాక, జనవరి 18, ప్రబాతవార్త**

దుద్దెడలోని స్వయంభూ శంభు దేవాలయంలో రెండవ రోజు బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం దేవాలయంలో పటించిన శివ పంచాక్షరీ మంత్రంతో ఊరు ఊరంత మారుపోయింది. శివున్ని అభిసేకిసై ఆయన పరవశించిపోతడని స్వయంభూ శంభు లింగేశ్వర సేవా సమితి చైర్మన్ గొల్లపల్లి రామచంద్రమూర్తి తెలిపారు. ఉదయం స్వామి వారికి మహన్యాసపూర్వక ఏకదశ రుద్రవారభిషేకం, అన్నభిషేకం, ఫలరసాభిషేకం, అలంకరణ, తీర్థప్రసాద వితరణ, అమ్మవారికి అభిషేకం, అలంకరణ, పూజలు నిర్వహించారు. అనంతరం అలయ వైదిక మండపంలో రుద్ర హోమం, పాసుపత హోమం, నవగ్రహహోమం నిర్వహించి పూర్ణహుతి గావించారు. రాత్రి దిష్టి కుంభాలు, రథం అలయ ప్రదక్షిణ కార్యక్రమాలు ఎంతో ఘనంగా నిర్వహించారు.

**సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ పూజలు**

స్వయంభూ శంభు దేవాలయం వార్షిక బ్రహోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి దంపతులు శంభు దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయ సేవా సమితి సభ్యులు కలెక్టర్ దంపతులను సన్మానించి శేష వస్త్రాలను అందించారు. వీరితో పాటు సికింద్రాబాద్‌కు చెందిన ఉప్పుల పద్మ రాజేశ్వర్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో అలయ సేవా సమితి సభ్యులు మంచాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, దేశాయిరెడ్డి, రఘువరెడ్డి, గొనె శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, వడ్లకొండ శ్రీనివాస్, వెంకటరమణ, పెద్ది నర్సయ్యా, పబ్బోజు రాజయ్యా, పోల్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో కార్డన్ సర్చ్



మాట్లాడుతున్న తూప్రాన్ సీఐ శ్రీధర్

**వెల్దుర్తి, జనవరి18 ప్రభాతవార్త:**

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు గ్రామాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించి సరైన పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకుంటున్నామని, కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నామని తూప్రాన్ సీఐ శ్రీధర్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని నెల్లూరు గ్రామంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు సీఐతో పాటు నలుగురు ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది నాలుగు బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి వాహనాల తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా వాహనాల పత్రాలు, ఆధార్ కార్డులను పరిశీలించారు. సరైన పత్రాలు లేని, చలాన్లు పెండింగ్‌లో ఉన్న 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తూప్రాన్ సీఐ శ్రీధర్ తెలిపారు. సరైన పత్రాలు చూపించి వారి వారి వాహనాలను తీసుకెళ్లవచ్చన్నారు. చలాన్లు పెండింగ్‌లో ఉన్న వాహనాలకు చలాన్లు చెల్లించడంతో కొన్ని వాహనాలను ఇవ్వడం జరిగిందన్నారు. సరైన పత్రాలు లేకుండా వహనాలను అమ్మడం కానీ, కొనడం కానీ చేయొద్దన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఏ సమస్య వచ్చినా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. ఇందు కోసం గ్రామాల్లో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్‌లను నిర్వహిస్తున్నామన్నారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం గ్రామస్థులు 1 లక్షా 50 వేల రూపాయలు సమకూ ర్చడంతో వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి ఎస్ఐ మధుసూ దన్‌గౌడ్, తూప్రాన్ ఎస్ఐ సురేష్, శివ్వంపేట ఎస్ఐ రవికాంత్, మనోహరాబాద్ ఎస్ఐ సందీప్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇన్సూరెన్స్ డబ్బుల కోసమే హత్య

## కారు దగ్ధం కేసును వారం రోజుల్లోనే ఛేదించిన పోలీసులు

**మెదక్ రూరల్, జనవరి18 ప్రభాతవార్త:**

రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన కారు దగ్ధం కేసును వారంలోనే చేధించి విస్మయపరిచే వివరాలను సేకరించి చట్టం నుండి ఎవరూ తప్పించుకోలేరని, తప్పు చేసిన వారికి శిక్ష తప్పదని మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని తెలిపారు. బుధవారం మెదక్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో కారుదగ్ధం కేసుకు సంబంధించిన వివరాలను చేధించిన క్రమాన్ని విలేకరులకు వివరించారు. ఈ పుల 9న టేక్మాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామ శివారులో జరిగిన కారుదగ్ధం వ్యక్తి దహనం అనుమానాస్పదంగా ఉండటంతో కేసు నమోదు చేసుకొని చేసిన దర్యాప్తులో ఎవ్వరూ ఊహించనంతగా పరిణామాలు చోటుచేసుకుని వివరాలను తెలిపారు. ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని ప్రత్యేకంగా నాలుగు బృందాలను ఏర్పాటు చేసి కేసును



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ రోహిణి ప్రియదర్శిని

చేధించడం జరిగింది. నేరస్థుడు ప్రధాన నిందితుడు టేక్మాల్ మండలానికి చెందిన వెంకటాపూర్ భీమ్లాతండాకు చెందిన పాత్‌లోత్ ధర్మా ప్రభుత్వ ఉద్యోగిగా హైదరాబాద్ సెక్రటేరియేట్‌లో సెక్షన్ క్లర్క్‌గా ఉద్యోగం చేస్తున్నాడని, డబ్బు అధికంగా సంపాదించాలనే దురాశా ఈ హత్యకు పురిగొల్పిందని తెలిపారు. తన స్థాయికి మించి షేర్ మార్కెట్‌లో డబ్బులు పెట్టి లాభాలు రావడంతో అత్యాశకు వెళ్లి ప్రైవేట్ చిట్టీలు అన్ని పోగేసి షేర్ మార్కెట్‌లో ఉన్న డబ్బంతా పోగొట్టుకొని అప్పుల పాలయ్యాడని, ఈ అప్పులను తీర్చడానికి కుటుంబీకులతో కలిసి పలు ఆలోచనలు చేయగా ఇన్సూరెన్స్ కంపెనీలను మోసం చేసి లబ్ధి పొందాలని ఒక పథకం ప్రకారం సంవత్సరం నుండే తనపై 7.4 కోట్ల ఇన్సూరెన్స్‌లు వివిధ కంపెనీలలో కట్టి తనలాగా ఉండే వ్యక్తిని ఎవరినైనా చంపేసి తాను అజ్ఞాతంలోకి వెళ్లి వచ్చిన డబ్బుతో అప్పులు తీర్చాలనుకున్నాడు. దీనికోసం హైదరాబాద్‌లోని నాంపల్లి మెట్రో స్టేషన్‌లో చాలా రోజులుగా తనలా ఉండే వ్యక్తి కోసం గమనించి అంజయ్య అనే వ్యక్తిని తనకు మామిడి తోట ఉందని, దానికి వాచ్‌మెన్ పనికి ఎవరైనా కావాలని అంజయ్య అనే వ్యక్తిని సమకూర్చుకున్నారు. తనతో తన అక్క కుమారుడైన ఇంకో వ్యక్తి తేజావత్ శ్రీనివాస్‌ను సహాయం కోరాడు. ఈ క్రమంలో బాసరలో తనకు మామిడితోట ఉందని అంజయ్య అనే వ్యక్తిని నమ్మించి తనతో కారులో తీసుకెళ్లాడు. మార్గమధ్యంలో అంజయ్య మద్యం సేవించడంతో మద్యం సేవించిన వ్యక్తిని చంపితే ఇన్సూరెన్స్ క్లైమ్ అవుతుందో లేదో అని ఆరోజు రాత్రి నిజామాబాద్‌లో ఒక లాడ్జిలో ఉంచాడు. తెల్లవారి ఆ పని చేయాలనుకున్నాడు. కానీ అంజయ్య భోజనానికి అని బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అంతలోనే నిజామాబాద్ రైల్వే స్టేషన్ బయట తన వయస్సు గల వ్యక్తి ఒకాయనను లేబర్ అడ్డా నుండి పని ఉందని చెప్పి తీసుకెళ్లి తమ కారులో కూర్చుండబెట్టుకొని అదే రోజు రాత్రి 12 గంటలకు వారి హోండా అమేజ్ కారులో వెంకటాపురం చెరువ దగ్గరకు తీసుకెళ్లి అడ్డమీద లేబర్‌గా వచ్చిన వ్యక్తిని కారులో ముందు సీట్లో కూర్చోమని బలవంతంగా కూర్చుండబెట్ట కారుకి నిప్పటించి ఆ స్థలం నుండి పరారయ్యారు. మంగళవారం నేరస్థులు మెదక్ వస్తున్న క్రమంలో పక్కా సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని రిమాండ్‌కై కోర్టులో హాజరు పరిచారు. దీనికై వారి కుటుంబీకులు పాత్‌లోత్ ధర్మా, తేజావత్ శ్రీనివాస్, ధర్మ భార్య నీల, నీల అక్క తేజావత్ సుంధ తదితరులను బాధ్యులుగా చూపుతూ పోలీసులు నిందితులను రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును చేధించిన మెదక్ డీఎస్పీ సైదులు, అల్లాదుర్గ్, మెదక్, నర్సాపూర్ సీఐలు జార్జ్, మధు, షేక్ లాల్‌మదన్, సీసీ ఎస్ సీఐ గోపీనాథ్, పలువురు ఎస్ఐలను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు ఎస్పీ బాలస్వామిలు అభినందించారు.

### సైకిల్ మోటారుతో టక్కరు..

# డబ్బును దోచుకున్న పంతులు

## సిసి కెమెరా ఫుటేజితో ప్రభుత్వ టీచర్ అరెస్ట్

**సంగారెడ్డి టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:** అందరికి విద్యా బుద్దులు చెప్పాల్సిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు జల్సాలకు అలవాటు పడి అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ సంఘటన జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో వెలుగులోకి వచ్చింది. సంగారెడ్డి డిఎస్‌పి కథనం ప్రకారం... ఈ నెల 10వ తారీఖున మధ్యాహ్నం కొన్యాల రాములు తన భార్యతో కలిసి పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో 1లక్ష 50వేల నగదును డ్రా చేసుకుని ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతూ బైపాస్ రోడ్డు, పోతిరెడ్డిపల్లి సమీపంలో రోడ్డు పక్కన కూరగాయలు కొనేందుకు వాహనం దిగి రోడ్డు దాటుతుండగా గుర్తు తెలియని యువకుడు ద్విచక్ర వాహనంతో రాములును ఢీ కొట్టి రాములు చేతిలోని నగదు గల బ్యాగును తస్కరించాడు. బాధితుడు పోలీసులకు అదే రోజు ఫిర్యాదు చేయడంతో ప్రత్యేంగా టీంలు ఏర్పాటు చేయగా సిసి కెమెరాల ఫుటేజి ఆదారంగా కేసును చేధించారు. మంగళవారం పట్టణంలోని ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద మరో నేరానికి పాల్పడేందుకు సనాయతం అవుతున్న ప్రభుత్వ ఉపా ధ్యా యుడు సార సంతోష్ కుమార్ (38)





డబ్బులు దోచుకున్న ఉపాధ్యాయుడు, దొంగతనానికి వినియోగించిన బైక్

అదుపులోకి తీసుకుని విచారణ చేయగా తానే దొంగతనం చేసినట్లు ఒప్పుకోవడంతో పాటు చోరి చేసిన 1లక్ష 50 రూపాయల ను పోలీసులకు అందించాడన్నారు. గతంలో నేరస్తుడు సంతోష్‌కుమార్ ఖాదీరాబాద్ పాఠశాలలో విధులు నిర్వహించే తరుణంలో తోటి మహిళా ఉపాధ్యాయుల పట్ల ఆసభ్యంగా ప్రవర్తించడంతో ఉన్నతాధికారులు సంతోష్‌కుమార్‌ను సస్పెండ్ చేశారన్నారు. బుధవారం సార సంతోష్‌కుమార్‌ను అదుపులోకి తసీకుని రిమాండ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు డిఎస్‌పి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



రామాగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

# విగ్రం రామాగౌడ్ సేవలు చిరస్మరణీయం

### కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్‌గౌడ్

**పెద్దశంకరంపేట, జనవరి18 ప్రభాతవార్త:**

నారాయణఖేడ్ నియోజకవర్గానికి దివంగత ఉమ్మడి రాష్ట్ర గీత పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ విగ్రం రామాగౌడ్ అందించన సేవలు చిరస్మరణీయమని కేంద్ర ఫుడ్ కార్పోరేషన్ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు, అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రం రామాగౌడ్ బడుగు, బలహీన, పేద వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో ఆయన అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నా రు. పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, మెదక్ జిల్లా మాజీ బీజేపీ ఉపాధ్యక్షులు రాంచరణ్, పెద్దశంకరంపేట వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విఠల్, నాయకులు కృష్ణ మూర్తి, సాయిలు, దాదిగారి గంగాధర్, దాచ సంగమేశ్వర్, ఆయా గ్రామాల నుండి అధిక సంఖ్యలో అభిమానులు తరలి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పంచారు.

# దేశానికే దిక్సూచిగా ఖమ్మం బహిరంగ సభ విజయవంతం

### ఎంపీపీల ఫోరం జిల్లా అధ్యక్షులు హరికృష్ణ

**శివ్వంపేట, జనవరి18 ప్రభాతవార్త:**

యావత్తు భారతదేశం భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ వైపే చూస్తుందని, నాడు తెలంగాణలో సాధించిన విజయం నేడు బీఆర్ఎస్ పార్టీ కూడా దేశంలో కేసీఆర్ నాయకత్వంలో సత్తా చాటుతుందని మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ అన్నారు. బుధవారం మండల పార్టీ అధ్యక్షులు వై. రమణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఎంపీపీ ఉపాధ్యక్షులు రమాకాంత్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డిలతో కలిసి ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీని స్థాపించి మొదటగా ఖమ్మంలో నిర్వహించిన భారీ బహిరంగ సభ ఊహించిన విధంగానే విజయవంతం అయిందని ఆయన గుర్తు చేశారు. కనీ వినీ ఎరుగని రీతిలో ప్రజానికం తెలంగాణ ప్రాంతంతో పాటు వివిధ రాష్ట్రాల నుండి ఆవిర్భావ సభకు రావడం గొప్ప విషయమని ఆయన అభిప్రాయపడ్డారు. నేడు కేంద్రంతో పోరాడే సమయం ఆసన్నమైందని, అదేవిధంగా వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా కేసీఆర్ నాయకత్వంలో ముందుకు వస్తున్నారని కల్లూరి హరికృష్ణ అన్నారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం కావడంతో దేశానికే దిక్సూ చిగా మారిందని ఆయన అన్నారు. రాష్ట్రాల హక్కులు, అధికారాలను ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని, దర్యాప్తు సంస్థలు బీజేపీ సంస్థలుగా మారిపోయాయని స్వయంగా ముఖ్యమంత్రులే అంటున్నారని హరికృష్ణ చెప్పారు.

**ఖమ్మంకు తరలివెళ్లిన ప్రజాప్రతినిధులు, నాయకులు**

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభ సందర్భంగా ఖమ్మం పట్టణంలో నిర్వహించిన భారీ బహిరంగ సభకు శివ్వంపేట మండలం నుండి ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున తరలి వెళ్లడం జరిగింది. పార్టీ అధిష్టానం సూచనల మేరకు ప్రజా ప్రతినిధులతో పాటు ముఖ్య నాయకులు ఖమ్మం వెళ్లిన విషయం తెలిసిందే.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలి

## అదనపు కలెక్టర్ రమేష్

**మెదక్ అర్బన్, జనవరి18 ప్రభాతవార్త:** అందరు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గణతంత్ర దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని అదనపు కలెక్టర్ రమేష్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రమేష్ మాట్లాడుతూ 26వ తేదీన ఉదయం 9.00 గంటలకు కలెక్టరేట్ ఆవరణలో జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ హరీష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రజలను ఉద్దేశించి జిల్లాలో అమలు జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల ప్రగతిపై ప్రసంగిస్తారని, అందుకనుగుణంగా తగు ఏర్పాట్లు చేయాలని డీఎస్పీ (ఏఆర్) శ్రీనివాస్‌కు సూచించారు. పట్టణమంతా శుభ్రంగా ఉండేలా చూడాలని, మైదానంలో వాటరింగ్ చేయాలని మున్సిపల్ కమీషనర్‌కు సూచించారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులచే దేశ భక్తిని పెంపొందించే సాంస్కృతిక కార్యక్రమాలు ఆరుకు మించకుండా చూడాలని డీఈవో రమేష్ కుమార్, జిల్లా సైన్స్ అధికారులు రాజిరెడ్డిలకు సూచించారు. స్వయం సహాయ సంఘాల సభ్యులను, యువతను సమీకరించాలని డీఆర్‌డీవో, మెప్మా, జిల్లా యువజన సంక్షేమాధికా రులకు సూచించారు. స్టాల్స్ ఏర్పాటుతో పాటు రుణాల పంపిణీకి సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని సూచించారు. అధికారులు తమకు అప్పగించిన పనులను పూర్తి చేసేలా, వేడుకలను విజయవంతంగా నిర్వహించేలా పర్యవేక్షిం చాలని ఏడీ మైన్స్ జయరాజ్‌కు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు జయరాజ్, కృష్ణమూర్తి, కేశూరం, జెంలా నాయక్, విజయలక్ష్మీ, బ్రహ్మ జీ, ఆశాకుమారి, ఇందిరా, రజిని, చిన్న సాయిలు, కాసిం, శ్రీనివాస్‌రావు, రాజేంద్ర ప్రసాద్, రమేష్ కుమార్, రాజిరెడ్డి, రజాక్ వేణుగోపాల్‌రావు, యూనుస్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రమేష్

# జంతు సంక్షేమ నిబంధనలు ప్రతిపౌరుడికి తెలియజేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ విఎఎస్ డాక్టర్లకు సూచన

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విధిగా పాటించాల్సిన నిబంధలను విఎఎస్ డాక్టర్లు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో జిల్లాలోని జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జర్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. పశు ప్రక్షోత్సవ అవగాహన కార్యక్రమం జిల్లాలో ఈనెల 30 వరకు నిర్వహించనున్నారు. అవగాహన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన సదస్సులు,ర్యాలీలు,వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్‌ఖాన్ మాట్లాడుతూ వెటర్నరీ దవాఖాన ప్రాంతంలో ఉన్న పౌల్ట్రీలు,గొర్రెల, పందులు, డైరీఫాంల వివరాలను విధిగా సేకరించాలన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకవచ్చిన దళితబంధు పథకంలో లబ్దిదారులు పౌల్ట్రీ, డైరీ ఫామ్‌ల తో లాభదా యకం పొందుతున్నారని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పథకాలు తీసుకవచ్చిన రైతులకు తెలియజేయలన్నారు. అంతకు ముందు రాష్ట్ర జంతు సంక్షేమ సంస్థ హైదారాబాద్ జారీ చేసిన కరపత్రాన్ని అవిష్కరించారు. జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి జగత్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ అశోక్‌కుమార్, సహాయ సంచాలకులు రవికుమార్ పాల్గొన్నారు.



కరపత్రం ఆవిష్కరిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ తదితరులు

# త్రిబుల్ ఆర్ రోడ్డుతో నష్టపోతాం

## ప్రజాభిప్రాయ సేకరణతో రైతుల ఆవేదన.. హాజరైన అదనపు కలెక్టర్ వీరారెడ్డి

**చౌటకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం నిర్వహించిన పర్యావరణపై ప్రజాభిప్రాయ సేకరణలో రైతులు రోడ్డు వద్దని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ రోడ్డు వలన సారవంతమైన భూములు కోల్పోవాల్సి వస్తుందని, ఫలితంగా తమ బతుకులు రోడ్డు పాలవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎకరా రెండెరాలు భూమి ఉన్న తమ పరిస్థితి ఏమిటని రైతులు ప్రశ్నించారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించినా అది ఏ పనికి సరిపోదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో వేసిన హైవే రోడ్డుతో తాము భూములు కోల్పోయినా నష్టపరిహారం పూర్తి స్థాయిలో అందలేదని విచారం వ్యక్తం చేశారు. సమావేశంలో అధికారులు మాట్లాడుతున్న తరుణంలో రైతులు జాతీయ రహదారిని దిగ్బంధం చేశారు. రైతులకు నష్టపరిహారం ఇప్పించేలా చర్యలు తీసుకుంటామని అధికారులు హామి చేశారు. భూమికి బదులు భూమి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ మంచు నగేష్ అంబాదాస్, తహసీల్దార్ కిష్టయ్య, సిఐ నాగరాజు, ఎస్ఐలు పాల్గొన్నారు.



ఆందోళన కారులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు



మాట్లాడుతున్న విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ నాయకులు

## జిహాదీల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి -విశ్వహిందూ పరిషత్

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 18 ప్రభాతవార్త:** అస్సాంలో భజరంగ్ దళ్ కార్యకర్తలను జిహాదీలు చంపడాన్ని ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ మెదక్ జిల్లా ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ రమేష్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి మెదక్ జిల్లా విశ్వహిందూ పరిషత్ సంఘటన మంత్రి పుట్టి మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ప్రేమ పేరుతో హిందూ అమ్మాయిలను చంపడాన్ని మనం చూస్తున్నామని, హిందూ ధర్మానికి రక్షణ కవచంగా ఉండే భజరంగ్‌దళ్ కార్యాకర్తలపై జిహాదీలు దాడులు చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇలాంటి సంఘటనలపై కఠిన చర్యలు తీసుకొని నూతన చట్టాన్ని తీసుకు రావాలన్నారు. దేశంలో ఎవరైనా సరే, ఏ సంస్థ పేరుతోనైనా సరే హింసాత్మకమైన ప్రేరణ చేసినట్లయితే వారిని, ఆ సంస్థలను నిర్దాక్షిణ్యంగా బహిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి చెన్న రామచందర్, పట్టణ అధ్యక్షులు ఆరెల్ల అరవింద్, విభాగ్ ప్రచార ప్రముఖ్ అప్పల సునీతల్, భజరంగ్ దళ్ నాయకులు బండి నరేష్, వెంకట్, సతీష్, ప్రశాంత్, నాగచరణ్ తదతరులు పాల్గొన్నారు.

## చిన్నశంకరంపేట ఎంపిడివోగా ప్రవీణ్

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** చిన్నశంకరంపేట ఎంపీడీవోగా ప్రవీణ్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కొల్చారం నుండి బదలీపై ఇక్కడికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో గణేష్‌రెడ్డి కొల్చారం మండలానికి బదలిపై వెళ్లారు. మండల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## కొల్చారం ఎంపిడివోగా బాధ్యతలు చేపట్టిన గణేష్‌రెడ్డి

**కొల్చారం, జనవరి 18 ప్రభాతవార్త:** కొల్చారం ఎంపీడీవోగా గంగుల గణేష్‌రెడ్డి బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన ప్రవీణ్‌కుమార్ చిన్నశంకరంపేటకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా గణేష్‌రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇక్కడ పనిచేయడంతో ప్రజా ప్రతినిధులు, అధికారులతో మంచి సంబంధాలు ఉన్నాయన్నారు. మండల అభివృద్ధికి ఈ తత్సంబంధాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అందరి సహకారంతో మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు.

## 'కంటివెలుగు' నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి



సీతారాం తండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరం

**కొల్చారం, జనవరి 18 ప్రభాతవార్త:** నేడు (గురువారం) మండల పరిధిలోని సీతారాం తండాలో నిర్వహించే కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమానికి సర్వ సిద్ధం చేసినట్లు కొల్చారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు రమేష్‌నాయక్ తెలిపారు. బుధవారం సీతారాంతండాలో ఏర్పాట్లను రమేష్‌నాయక్ పరిశీలించారు. సీతారాంతండాలో కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. రెండు రోజులపాటు సీతారాంతండాలో కంటివెలుగు శిబిరాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించాలి



సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ కాలమానిని ఆవిష్కరిస్తున్న దృశ్యం

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతి కల్పించాలని సెకండరి గ్రేడ్ టీచర్స్ యూనియన్ మండల అధ్యక్షుడు నర్సింలు డిమాండ్ చేశారు. బుధవారం చిన్నశంకరంపేట పట్టణంలో ఆ సంఘం ఆధ్వర్యంలో కాలమానిని ఆవిష్కరించారు. బదిలీలను పారదర్శకంగా చేపట్టాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివ, ప్రవీణ్ కుమార్, లక్ష్మీ పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



పద్మశాలి క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షుడు జయరాములు

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీసోమేశ్వర స్వామి దేవాలయం వద్ద బుధవారం పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు జయరాములు, సంఘం కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డాక్టర్ సత్యనారాయణ, కిష్టయ్య, పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వనదుర్గమ్మ ఆదాయం రూ. 47 లక్షలు

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:** స్వయంభూవుగా కొలువుదీరి భక్తులతో నిత్యపూజలందుకుంటున్న ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీని బుధవారం లెక్కించగా అమ్మవారికి భక్తులు 47లక్షల 89 వేల రూపాయలు సమర్పించుకున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ రంగారావు, ఆలయ ఇఒ సార శ్రీనివాస్, ఆలయ కమిటీ చైర్మన్ బాలాగౌడ్ తెలిపారు. ఆలయ ఆవరణలోని గోకుల్‌షెడ్‌లో శ్రీభ్రమరాంబిక సేవా సమితి సభ్యులు సునీతరెడ్డి ఆధ్వర్యంలో హుండీని లెక్కించారు. భక్తులు హుండీలో 47లక్షల 89వేల 90 రూపాయలను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు వెంకటేశం, నాగభూషణం, మనోహర్, పెంటయ్య, యాదయ్య, బాగారెడ్డి, సాయిలు, మోహన్‌రావు, శ్రీనివాస్‌రావు, చక్రపాణి, ఆలయ సిబ్బంది సూర్యశ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసశర్మ, లక్ష్మీనారాయణ, నాయికోటి రవి, మహేష్, యాదగిరి, నరేష్, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఏడుపాయల్లో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

# ఎన్టీఆర్‌కు ఘన నివాళి

**చిన్నశంకరంపేట, జనవరి 18, ప్రభాతవార్త:** నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం మండల పరిధి గజగట్లపల్లిలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు వెంకటేశం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళుల ర్పించారు. కార్యక్రమంలో నాయకులు శేఖర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.



మాచవరంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

**మాచవరంలో...**

**మెదక్, జనవరి 18 ప్రభాతవార్త:** నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా మెదక్ మండలంలోని మాచవరం గ్రామంలో బుధవారం టిడిపి మెదక్ పార్లమెంట్ అధ్యక్షుడు, దుబ్బాక ఇన్‌చార్జి ఇల్లెందుల రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మెదక్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఏకె. గంగాధర్‌రావుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరంఅన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు మాట్లాడుతూ వెండితెర ఇలవేల్పు, మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ జీవితం ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అఫ్జల్, నాయకులు రమేష్‌చందర్, లక్ష్మణ్‌యాదవ్, కరీం, అల్లుడు విష్ణు, వెంకటరావు, కరుణాకర్, దుర్గాప్రసాద్, వడ్ల వెంకటేశం, లచ్చయ్య, బెల్లవారం ప్రసాదరావు, నాగేశ్వరరావు, దాసరి సురేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**శివ్వంపేట, జనవరి 18 ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామాల్లో బుధవారం ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి సందర్భంగా ముఖ్య నాయకులు, అభిమానులు ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి హనుమంతు వెంకటరమణారావు మాట్లాడుతూ తెలుగు జాతిని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మెదక్ పార్లమెంట్ ఉపాధ్యక్షులు మల్లవరం భాస్కర్‌రెడ్డి, శివ్వంపేట మండల పార్టీ అధ్యక్షులు జంగం నాగేష్, జిల్లా అధికార ప్రతినిధి మీసాల కృష్ణ, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండి కుమార్, సంతోష్‌గుప్త, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



శివ్వంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



గజగట్లపల్లిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టిడిపి గ్రామ అధ్యక్షుడు వెంకటేశం

## పాపన్నపేట ఎంపిడిఓగా జగదీశ్వర్ బాధ్యతల స్వీకరణ

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:** పాపన్నపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా జగదీవ్వర్‌చారి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇంత వరకు మండలంలో ఎంపిడిఓగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ కౌడిపల్లి మండలానికి బదిలీపై వెళ్లగా వెల్దుర్తి మండలం నుంచి మండలానికి బదిలీపై వచ్చారు. కార్యాలయానికి చేరుకున్న జగదీశ్వరచారిని కార్యాలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. కార్యాలయంలో బాధ్యతుల స్వీకరించి అధికారులను, సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

## వెల్దుర్తి ఇన్‌చార్జి ఎంపిడివోగా వెంకటలక్ష్మమ్మ

**వెల్దుర్తి, జనవరి 18 ప్రభాతవార్త:** వెల్దుర్తి మండల ఇన్‌చార్జి ఎంపీడీవోగా వెంకటలక్ష్మమ్మ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన జగదీశ్వరచారి పాపన్నపేట మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. నిజాంపేట ఎంపీడీవోగా పనిచేసిన వెంకట లక్ష్మమ్మ వెల్దుర్తి ఇంచార్జి ఎంపీడీవోగా వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## దండోరా మహాధర్నా కరపత్రం విడుదల



దండోరా మహాధర్నా కరపత్రాన్ని విడుదల చేస్తున్న దృశ్యం

**కొల్చారం, జనవరి 18 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు దళితబంధును వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఎమ్మార్పీఎస్ జాతీయఅధ్యక్షులు మేడి పాపన్న, రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనన్నల నాయకత్వంలో ఫిబ్రవరి 3వ తేదీన డప్పు చప్పుళ్లతో కలెక్టరేట్ వద్ద ధర్నా, 14వ తేదీన ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నకు ప్రజలు తరలి వెళ్లడం జరుగుతుందని మండల ఎంఎస్ఎఫ్ అధ్యక్షులు పుర్ర మహేష్ మాదిగ అన్నారు. బుధవారం ఈ మేరకు దండోరా మహాధర్నా కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జానాభా దామాషా ప్రకారం అర్హులైన పేదలకు రైతుబంధు పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. దళితులు ఆత్మగౌరవంతో జీవించడానికి దళితబంధును తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించారని, కానీ దీని అమలు విషయంలో అనేక చీకటి కోణాలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యంత జనాభా కలిగిన వారు మాదిగలే అని, దళితబంధు ఇవ్వకుండా మాదిగలు చైతన్యవంతులై ఓటుతో తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే దళితబంధు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీహెచ్. దుర్గయ్య, టి. యాదయ్య, ఎస్. నవీన్, ఏసు, అనోక్, కమార్, శ్రీకాంత్, జి. కుమార్, రాజు. జాన్, గిరి, ప్రతాప్, సీహెచ్. సన్నీ, మధు, కిషోర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తగరతి విద్యార్థులకు స్నాక్స్ పంపిణీ

కొల్చారం, జనవరి18 ప్రభాతవార్త: మండల పరిధిలోని వరిగుంతం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నందున జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ స్నాక్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం సుశీల్య, వీవో వోబీఎస్ సీసీ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించిన డీఎస్‌వో, డీఎల్పీవో

**వెల్దుర్తి, జనవరి 18 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు శిబిరాన్ని బుధవారం డీఎస్‌వో శ్రీనివాస్, డీఎల్పీవో శ్రీనివాస్, ఇంచార్జి ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేయాలన్నారు. ప్రజలు కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా కళ్లద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఈవో బలరాంరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.



కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్‌వో, డీఎల్పీవో



ఎన్‌టిఆర్‌విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

## ఘనంగా ఎన్‌టిఆర్ వర్ధంతి

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. అదేవిదంగా నర్సాపూర్ నియోజక వర్గంలోని పలుచోట్ల ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. నర్సాపూర్‌లో టిడిపి అసెంబ్లీకన్వీనర్ హన్మంతు వెంకటరమణారావు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించారు. అంతేగాక నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్‌లు పంపిణీ చేశారు. అదేవిదంగా చిన్నచింతకుంట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు సంతోష్ గుప్త, మండల తెలుగు యువత అధ్యక్షులు భూమేష్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండి కుమార్, జిల్లా అధికార ప్రతినిధి మీసాల కృష్ణ, దుర్గయ్య, కంది ప్రబాకర్, జి.ప్రవీణ్, కుమార్, శివ. అంజయ్య, మల్లేషం, హైదర్‌బెగ్, అహ్మద్, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

**మర్కుక్, జనవరి 18 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపిపి పాండుగౌడ్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 19వ తేదీ గురువారం మండలంలోని అంగడికిష్టాపూర్, మర్కుక్ గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంబిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## బిజెపిని బలోపేతం చేయాలి

### నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** బిజెపి బలోపేతం చేయాలని ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. బుధవారం ఎల్లాపూర్ గ్రామంలో భూత్ కమిటీ సభ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజక వర్గంలో బిజెపిని బలోపేతం చేసి జెండా ఎగురవేయాలన్నారు. ఇందుకోసం భూత్ కమిటీ సభ్యులు నాయకులు కృషి చేయాలన్నారు. ఈమేరకు సభ్యులతో పార్టీ స్థితిగతుల గురించి, పార్టీ అభివృద్ది గురించి చర్చించడం జరిగింది. ఈకార్యక్రమంలోనర్సాపూర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వాల్దాస్ మల్లేష్‌గౌడ్ తో పాటు బిజెవైఎం మండల అధ్యక్షులు పోతురాజు అనిల్, గ్రామ భూత్ అధ్యక్షులు సురేశ్, ఉపాధ్యక్షులు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి అశోక్, కార్యదర్శి మన్నె శేఖర్, కృష్ణ, భూత్ సభ్యులు వీరేశ్, మహెష్, రాజు, వెంకటేష్, నరెందర్ తదితరులు పాల్గొన్నారు.



బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న వాల్దాస్ మల్లేష్‌గౌడ్

## రేషన్ బియ్యం పట్టివేత

**నర్సాపూర్, జనవరి 18.ప్రభాతవార్త:** మండలంలోని కాగజ్ మద్దూర్ గ్రామంలోగల రైస్‌మిల్లుపై బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వంద క్వింటాళ్ల రేషన్ బియ్యం, రెండు ఆటోలు పట్టు పడ్డాయి. దాడుల్లో పట్టుబడిన రేషన్ బియ్యాన్ని నర్సాపూర్‌లోని పౌర సరఫరాల గిడ్డంగికి తరలించారు. అంతేగాక పట్టుబడిన ఆటోలను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడుల్లో విజిలెన్స్ ఎన్ ఫోర్స్‌మెంట్ అధికారులు రాంరెడ్డి, సతీష్‌రెడ్డి, మీరా, సివిల్ సప్లై డిప్యూటీ తమాశీల్దార్ సాజిద్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ బాధితులకు న్యాయం చేసి ఆదుకోవాలి

### డిబిఎఫ్ జాతీయ నాయకుడు శంకర్

**కొండపాక, జనవరి 18, ప్రభాతవార్త**

కొండపోచమ్మ, మల్లన్నసాగర్ భూ నిర్వసితులను మరోసారి నిర్వాసితులుగా మార్చి వారికి అన్యాయం చేయడం తగదని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి లింగుపల్లి శంకర్, ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు మైస రాములు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొండపాక మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లిలో ప్రభుత్వం రైల్వేలైన్ కోసం స్వాధీనం చేసుకున్న భూమిని బుధవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ మల్లన్న, కొండపోచమ్మ సాగర్‌ల నిర్మాణంలో సర్వం కోల్పోయిన 22 మంది దళితులు ప్రభుత్వం అక్కడ ఇచ్చిన నష్ట పరిహారాన్ని వృధా చేయకుండా తిమ్మారెడ్డిపల్లిలో సర్వే నంబర్ 133/1లో ఏర్పాటు చేసిన శ్రీ గాయత్రి వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వీరు కొనుగోలు చేసిన స్థలాన్ని కొత్తపల్లి-మనోహరబాద్ రైల్వే నిర్మాణం పనికి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని దళితులను మరో మారు నిర్వాసితులను చేయడం బాధకరమన్నారు.



రైల్వే లైన్‌లో పోయిన భూమిని పరిశీలిస్తున శంకర్

**కలెక్టర్ హామీలు విలువ లేనివేనా..**

భూములు కోల్పోతున్న విషయం తెలుసుకున్న బాధితులు అప్పటి కలెక్టర్ వెంకట్ రాంరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ ధరణిలో పేరున్న భూ యజమానికి రూ॥ 20.60 లక్షల నష్టపరిహారం చెల్లించినందున బాధితులకు అదే ప్రాంతంలో ప్లాట్లు కేటాయించి రూ॥ 2 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని ఇచ్చిన హామిని వెరవేర్చకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.

ఈ విషయమై అదే రోజు బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతి పత్రం ఇవ్వగా కోర్టుకు వెళ్లమని నిర్లక్ష్యంగా సమాదానం చెప్పడం తగదన్నారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన అదనపు కలెక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నడని అతనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూ బాధితులు ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు అంజి, మహేందర్, బాబు, శ్రీను, మల్లయ్య, రవీందర్, లింగం, కర్ణాకర్ పాల్గొన్నారు.



ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బిజెపిలో చేరిన వార్డు మెంబర్లు

## రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపిదే అధికారం

### దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**రాయపోల్, జనవరి 18, ప్రభాతవార్త :** రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ పార్టీని నమ్మేస్థితిలో ప్రజలు లేరని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు అన్నారు. బిజెపి ఎస్సీ మోర్చ జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రాంచంద్రం, గ్రామ శక్తి కేంద్రం ఇంచార్జ్ నీల స్వామి ఆధ్వర్యంలో బుధవారం రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామానికి 6,7వ బీఆర్ఎస్ పార్టీ వార్డు మెంబర్లు తొగుటలచ్చు బాలపోచయ్య,పుల్లె వెంకటి లు, అలాగే 5వ వార్డు మెంబరు భర్త, మాజి వార్డు మెంబర్ కర్రోని యాదగిరి, విద్య కమిటీ మాజీ చైర్మన్ వెంకని మల్లయ్యలు ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే వారికి కండవా కప్పి బిజెపిలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ. ప్రజలకు ఇచ్చిన హామిలను నేరవేర్చడంలో సిఎం కేసిఆర్ విఫలమయ్యారని అన్నారు. ఇక రాబోవు రోజుల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీని నమ్మె స్థితిలో లేరని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో ఆర్మి చంద్రం, రాచకొండ వెంకటేష్, తొగుట లచ్చురవి, జోడు హనుమంతు, అమ్మని యాదగిరి, రాచకొండ రవి, హరికృష్ణాగౌడ్ పాల్గొన్నారు.

## కొండపోచమ్మ ఆలయానికి రూ.8.15 లక్షల ఆదాయం



కొండపోచమ్మ ఆలయంలో హుండీని లెక్కిస్తున్న దృశ్యం

**జగదేవ్‌పూర్, జనవరి 18 (ప్రభాతవార్త):** శ్రీకొండపోచమ్మ ఆలయ హుండీని బుధవారం చైర్మన్ జంబుల శ్రీనివాస్‌రెడ్డి, ఈఓ మోహన్‌రెడ్డి, సర్పంచ్ రజితరమేష్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఈ సందర్భంగా ఈఓ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మూడు నెలలుగా భక్తులు అమ్మవారికి సమర్పించిన కానుకలను లెక్కించగా రూ.8 లక్షల 15వేల 164 రూపాయల ఆదాయం వచ్చిందని, వచ్చిన ఆదాయాన్ని అమ్మవారి బ్యాంకు ఖాతాలో జమచేసి ఆలయ అభివృద్ధికి ఖర్చు చేస్తామన్నారు. త్వరలో జాతర ప్రారంభమవుతున్నందున రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకొని అమ్మవారి కృపను పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ సిబ్బంది శివరాజ్, ఆలయ సిబ్బంది వెంకట్‌రెడ్డి, పుల్లం కనకయ్య, బోర్డు సభ్యులు దాచారం కనకయ్య, అర్చకులు లక్ష్మణ్, గోవర్ధన్, తిరుపతి, ఐలయ్య, రమేష్, ఆలయ సిబ్బంది అంజయ్య, హరిబాబు, చందు, సుధాకర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమా చెక్కులు అందజేత

**జగదేవ్‌పూర్, జనవరి 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు రైతుబీమా చెక్కులను గజ్వేల్ ఏఎంసి వైస్ చైర్మన్ రాచమల్ల ఉపేందర్‌రెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా సిఎం కెసిఆర్ రైతుల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. రైతుబంధు, రైతుబీమా పథకాలు రైతు కుటుంబాలకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి వసంతరావు, ఏఈఓ మమత, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జూపల్లి మధు, రైతులు వంటేరు భాగ్యరెడ్డి, సుధాకర్‌రెడ్డి, బొల్లు రమేష్, బరిగె లింగం, గడ్డమీది రమేష్, సుజాత, మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**మర్కుక్, జనవరి 18 (ప్రభాతవార్త):** మండల కేంద్రానికి చెందిన ర్యాకం హరీన్ అనారోగ్యంతో మంగళవారం సాయంత్రం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం మృతుని కుటుంబసభ్యులకు రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు నాయకులు ఉన్నారు.

## కన్యకాపరమేశ్వరిని దర్శించుకున్న ఆర్య వైశ్య సంఘం సభ్యులు

**కొండపాక, జనవరి 18, ప్రభాతవార్త :** ఆర్యవైశ్య కుటుంబ సభ్యులను చల్లగా చుడాలని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ జన్మస్థలమైన ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగొండలో అమ్మవారి పారాయణం చేసి ఒకరోజు రాత్రి నిద్ర చేసినట్లు అర్యవైశ్యులు తెలిపారు. గత రెండు రోజుల క్రితం అర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ పారాయణం చేసిన సందర్భంగా పెనుగొండకు వెళ్లినట్లు తెలిపారు. అర్యవైశ్యుల కుటుంబలను చల్లగా చూడలని వేడుకున్నట్లు వివరించారు. అదే విధంగా బుధవారం ద్రాక్షారామం క్షేత్రాన్ని సందర్శించామన్నారు. శక్తి పీఠలైన 12వ శక్తి పీఠన్ని దర్శించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా అర్యవైశ్య సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల పాండురంగం, కుకునూరుపల్లి గ్రామ అధ్యక్షుడు, మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కన్యకా పరమేశ్వరీని దర్శించుకున్న అర్యవైశ్య సంఘం సభ్యులు

## ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు

**పాపన్నపేట, జనవరి 18, ప్రభాతవార్త:** గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన సంఘటన మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన రఘుపతి రాజు ట్రాక్టర్‌తో పొలంను చదును చేసేందుకు ట్రాక్టర్‌కు దమ్ము చక్రాలను భిగించి పొలం చదును చేసే పనులు చేపడుతున్నాడు. మంగళవారం రాత్రి కావడంతో ట్రాక్టర్‌ను పొలం వద్దనే ఉంచి ఇంటికి చేరుకున్నాడు. గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌కు నిప్పంటించి పూర్తిగా దగ్ధం అయ్యేలా చేశారు. బుధవారం తెల్లవారు జాము అటుగా వెళ్లిన గ్రామస్థులు ట్రాక్టర్ కాలిపోవడాన్ని గుర్తించి రఘుపతి రాజు కుటుంబానికి సమాచారం అందిచగా కుటుంబీకులు పొలవ వద్దకు చేరుకుని ట్రాక్టర్ కాలిపోవడాన్ని గమనించి పోలీసులకు సమాచారం అందించారన్నారు. ఉద్దేశపూర్వకంగానే గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను కాల్చేశారని కుటుంబ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ వివరించారు.



ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన దృశ్యం


మాట్లాడుతున్న రాజమౌళి

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి

**-మున్సిపల్ ఛైర్మన్ ఎన్‌సి.రాజమౌళి**

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** కంటి వెలుగు శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి, కమిషనర్ ఎస్.విద్యాధర్‌లు పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని అవసరమున్న ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. నేటి నుండి కంటి వెలుగు ఉచిత పరీక్ష కేంద్రాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్ కమిషనర్ విద్యాధర్‌తో కలిసి కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. మున్సిపల్ పరిధిలో కంటిచూపు సమస్యతో బాధపడుతున్న వారు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, 1వ వార్డులో వారం రోజుల పాటు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కంటి వెలుగు శిబిరానికి వచ్చే వారు తమ ఆధార్, రేషన్ కార్డు తీసుకొని రావాలన్నారు. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డితో పాటు వివిధ ప్రజాప్రతినిధులు కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి హిరణ్మయి, డీఈఓ లిఖిత్, మాధురి, స్థానిక కౌన్సిలర్ బొగ్గుల చందు, మున్సిపల్ శాఖ అధికారులు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఒకటవ వార్డులో కంటివెలుగుపై అవగాహన..


కంటివెలుగుపై అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం గురువారం నుండి ప్రారంభిస్తోందని ప్రజలందరూ వినియోగించుకోవాలని ఇంటింకి తిరుగుతూ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న విజ్ఞప్తి చేశారు. ఉచతింగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందని ఆపరేషన్లు అవసరమైన వారికి చేస్తారని వెల్లడించారు.క ార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్ కొంకట నళినీదేవిరవిందర్‌లు పాల్గొన్నారు.

### మండలంలో నేడు 'కంటి వెలుగు' ప్రారంభం


కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఓ రాము

**బెజ్జంకి, జనవరి 18, ప్రభాతవార్త :** మండలంలో ఈనెల 19న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించడం జరుగుతుందని ఎంపిడిఓ దమ్మని రాము తెలిపారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేట గ్రామంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అవరణలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని అయన సందర్శించి మాట్లాడారు. కంటి పరీక్షలు నిర్వహించేందుకు అణువుగా వైద్యులకు అన్ని రకాల సదుపాయాలను కలిపించడం జరిగిందన్నారు. గ్రామస్తులు వైద్యులకు సహకరించి కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### పోతారం(ఎస్) కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్) గ్రామ పంచాయతీ కార్యదర్శిపై చర్యలుతీసుకోవాలని పదవ వార్డు సభ్యులు చెంచల ఎల్లయ్య అధికారులను కోరారు.పంచాయతీకి సంబంధించిన నిధులు లెక్కలు చెప్పకుండా తీర్మానాలు రాయకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఎల్లయ్య కోరుతున్నారు.

### జాతీయ జెండా ఆవిష్కరణలో అంబేద్కర్ ఫొటో పెట్టాలి


జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేస్తున్న శంకర్

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** గణతంత్ర దినోత్సవం రోజున జాతీయ జెండా వద్ద అంబేద్కర్ చిత్రపటం తప్పనిసరిగా పెట్టేలా ఆదేశాలు జారీ చేయాలని బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓ రహమాన్‌కు డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రపంచ దేశాలన్నింటిలో గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని, రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన మహానుభావుడి ఫోటోలు పెట్టకుండా జెండా ఆవిష్కరించడం సమంజసంకాదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ పొలిట్ బ్యూరో సభ్యుడు మైస రాములు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ, డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

### అంత్యక్రియల్లో పాల్గొన్న వోరుగంటి అనంద్

**బెజ్జంకి, జనవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రానికి చెందిన ఓ దిన పత్రిక విలేకరి తండ్రి రవీంద్రచారి మరణించగా బుధవారం రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యులు వోరుగంటి అనంద్ రవీంద్రచారీ భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించి అంత్యక్రియాల్లో పాల్గొన్నారు. అయన వెంట ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు అక్కరవేణి పోచయ్య, బిఆర్ఎస్ నాయకులు వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### జాతర ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు అధికారులు

**కోహెడ, జనవరి 18, ప్రభాతవార్త :** మాఘ అమావాస్య సందర్భంగా ఈనెల 21న మండల పరిధిలోని సింగరాయ ప్రతాప రుద్ర జాతర ఏర్పాట్లను హుస్నాబాద్ సీఐ కిరణ్ పరిశీలించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాతర ప్రశాంతంగా జరిగేటట్లు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోహెడ ఎస్ఐ నరేందర్‌రెడ్డి, తంగళ్లపల్లి సర్పంచ్, కూరెళ్ల సర్పంచ్ ఇరు గ్రామాల ప్రజలు, పీసీలు రమేష్, రాజు, రమేష్, నాయక్ పాల్గొన్నారు.


జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

# బిఆర్ఎస్ బహిరంగసభకు తరలిన పార్టీ శ్రేణులు

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** ఖమ్మంలో జరిగిన తొలి భారత రాష్ట్ర సమితి బహిరంగ సభకు రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 300 మంది కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన తొలి బహిరంగ సభ లక్షలాది మందితో జరగడం చరిత్రాత్మకమన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుండి గతంలో ఎన్నడూ లేనివిధంగా పెద్దఎత్తున కార్యకర్తలను తరలించడం జరిగిందన్నారు.దేశంలోని నాలుగు జాతీయ పార్టీల నాయకులు,ముగ్గురు ముఖ్యమంత్రులు, ఒక మాజీ ముఖ్యమంత్రి, సిపిఐ జాతీయ నాయకులు రావడం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కేంద్రంలో అవలంభిస్తున్న నరేంద్రమోడి బిజెపి సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న మోడి సర్కార్‌ను గద్దె దించడమే లక్ష్యం అన్నారు. బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలివెళ్ళిన వారిలో ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, గజ్వేల్ మార్కెట్‌కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్,


ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో తరలివెళ్తున్న బిఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు

రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్‌రెడ్డి, జెడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు, పిఏసిఎస్ చైర్మన్లు, ఆత్మ కమిటీ చైర్మన్లు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**ఆత్మ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో...**

రాష్ట్రంలో నిర్వహిస్తున్న భారత రాష్ట్ర సమితి బహిరంగ సభకు గజ్వేల్ ఆత్మకమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డితోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్దఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఊడెం కృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలో బిఆర్ఎస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పడతారని, రానున్న రోజుల్లో సిఎం కెసిఆర్ ప్రధానమంత్రి కావడం ఖాయమన్నారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కళ్యాణ్‌కార్ నర్సింగరావు, ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎల్ల వెంకటేశం, బింగి లక్ష్మణ్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు స్వామిచారి, తోకల లక్ష్మి నర్సింహారెడ్డి, రఘుపతిరెడ్డి, కనకరాజు తరలివెళ్లారు.

### విద్యుత్ సమస్యలపై వినతిపత్రం అందజేయండి

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ, జగదేవ్‌పూర్, మర్కుక్, ములుగు, వర్గల్, కొండపాక, తొగుట, దౌల్తాబాద్, రాయపోల్ మండలాల పరిధిలోగల విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈనెల 19న ఉదయం 10.30 గంటలకు నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక (సిడి ఆర్ఎఫ్) ఛైర్‌పర్సన్ దిలీప్‌కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల వినతిపత్రం స్వీకరించడం జరుగుతుందని గజ్వేల్ డివిజనల్ ఇంజనీర్ ఆర్.భానుప్రకాష్ తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ డివిజన్ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఏమైనా సమస్యలు ఉంటే డివిజన్ విద్యుత్ కార్యాలయంలో జరిగే సమావేశానికి హాజరుకాగలరని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యేకు జాతర ఆహ్వాన పత్రిక అందజేత


ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందిస్తున్న దృశ్యం

**కోహెడ, జనవరి 18, ప్రభాతవార్త:** కూరెళ్ల గ్రామ పంచాయతీ అధ్వర్యంలో శ్రీప్రతాపరుద్ర సింగరాయ జాతర ఈనెల 21న శనివారం నిర్వహించడం జరుగుతుంది.జాతరకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్‌కుమార్‌కు హన్మకొండలోని అయన స్వగృహంలో బుధవారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. కార్యక్రమంలో కూరెళ్ల సర్పంచ్ గాజుల రమేష్, మాజీ ఎంపిపి తిప్పారపు శ్రీకాంత్, ఎంపిటిసి జాగిరి కుమారస్వామి, ఫాక్స్ వైస్ చైర్మన్ బండారి బాలరాజు, మాజీ సర్పంచ్‌లు కేతిరెడ్డి బాల్‌రెడ్డి, తాళ్లపల్లి ఎల్లయ్య, మున్నూరుకాపు సంఘం నియోజకవర్గ కన్వీనర్ గాజుల వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ నముకు ధర్మయ్య, పంచాయతీ పాలక వర్గం సభ్యులు మార్గం తిరుపతి, గాజుల రవీందర్, బండారి నరేష్, ఈగ మల్లయ్య, సంపంగి రాంచంద్రం, కొనవేని మంజులరాజు, చిట్యాల లక్ష్మీ శంకరయ్య, నాయకులు గాజుల మల్లయ్య, చాడ నర్సింహ్మారెడ్డి, గాజుల వెంకటయ్య, బండారి శ్రీనివాస్, బత్తిని వెంకన్న, దండవేని పోచమల్లు, అకుల నర్సయ్య, డీలర్ మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తెలుగువారి ఆత్మ గౌరవాన్ని చాటిచెప్పిన మహానేత ఎన్టీఆర్

**మొయినాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** తెలుగువారి ఆత్మ గౌరవాన్ని దేశానికి చాటి చెప్పిన మహానేత ఎన్టీఆర్ అన్నారు, బుధవారం ఎన్టీఆర్ వర్ధంతిని మొయినాబాద్ మండల చౌరస్తాలో టిడిపి నాయకులు చేవెళ్ల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కొమ్మిరడి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు జాతి, కీర్తని, తెలుగు వారి పౌరుషాన్ని, తెలుగువారి ఆత్మగౌరవాన్ని దేశానికి చాట్టి చెప్పిన మహనీయులు, భారతదేశ రాజకీయ చరిత్రలో తెలుగువారి వజ్రం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల పద్మారావు, షాబాద్ మాణిక్యం, యాదయ్య గౌడ్, బుర్రకాయల వెంకటేష్, ముదిరాజ్, పంచలింగాల రాఘవరెడ్డి, షాబాద్ ప్రవీణ్, బంది నరహరి, సత్యయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.


మైనార్టీ రుణాలకోసం లబ్ధిదారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు

### నర్సాపూర్‌లో మైనార్టీ రుణాల లబ్ధిదారుల ఎంపిక

**నర్సాపూర్, జనవరి 18 ప్రభాతవార్త:** నర్సాపూర్‌లోని మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మైనార్టీ లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎస్‌బిఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. మైనార్టీ రుణాల కోసం 83 మంది దరఖాస్తులు చేసుకున్నారు. దరఖాస్తులు చేసుకున్న వారికి ఇంటర్వ్యూలు తీసుకోవడం జరిగిందని బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ రాజేశ్ తెలిపారు. ఇంటర్వ్యూలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిఫల్ కమిషనర్ వెంకట్ గోపాల్ మాట్లాడుతూ నర్సాపూర్ పురపాలక సంఘం పరిధిలోని 2022-2023 సంవత్సరానికి గాను మైనార్టీ వెల్ఫేర్ శాఖ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను బ్యాంకర్ల ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ మధుసూదన్, సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, సభ్యులు పాల్గొన్నారు.

### కంటి వెలుగు శిబిరాలను పరిశీలించిన అధికారులు

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం నర్సాపూర్‌లోని 15వ వార్డులో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ విజయనిర్మల, రెడ్డిపల్లి పిహెచ్‌సి డాక్టర్ రఘువరన్, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తదితరులు పరిశీలించారు. కాగా పట్టణంలో ఏర్పాటు చేసిన మరిన్ని కంటి వెలుగు వైద్య శిబిరాలను వారు పరిశీలించడం జరిగింది. శిబిరాల వద్ద మౌలిక సదుపాయాలను. ఇతర ఏర్పాట్లను వారు పరిశీలించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ విజయనిర్మల, రెడ్డిపల్లి పిహెచ్‌సి డాక్టర్ రఘువరన్, మున్సిఫల్ కమీషనర్ వెంకట్‌గోపాల్ తో పాటు మున్సిఫల్ సిబ్బంది, మెప్మా, వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్ పట్టణంలోని కంటి వైద్య శిబిరాలను పరిశీలిస్తున్న అధికారులు

# వరి పైరును మింగేస్తున్న మొగి పురుగు

**బెజ్జంకి,జనవరి 18, ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రత్యామ్నాయ పంటలను పండించాలని వరి సాగును తగ్గించాలని రైతులకు అవగాహన కలిపించినా వరి పంటను సాగు చేసిన రైతులకు అదిలోనే అటంకాలతో కష్టాలు తప్పడం లేదు. ముందస్తుగా వరి నాట్లు వేసిన రైతులను చలి, మొగి పురుగు తీవ్ర నష్టాన్ని తెచ్చిపెడుతోంది. చూస్తుండగానే పొలం మొత్తం వ్యాపించి పనికిరాకుండా పోతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్‌లో దిగుబడులు అశించిన స్థాయిలో రాక నష్టపోయిన రైతులకు యాసంగిలో మొగి పురుగు సమస్యతో కోలుకోలేని స్థితికి చేరుకుంటున్నారు. రైతులు ప్రధానంగా డిసెంబర్ చివరి రెండు వారాల్లోపు నాట్లు వేసిన పొలాల పరిస్థితి మరి దారుణంగా ఉంది. ఇప్పటికే పలువురు దెబ్బతిన్న వరి పొలాన్ని దున్ని మళ్లి నాట్లు వేసేందుకు సిద్దమవుతున్నారు. పెట్టుబడికి వెనకడుగువేయని పెద్ద రైతులు తిరిగి నాట్లు వేసుందుకు సిద్దంగా ఉన్నా చిన్నా సన్నకారు రైతుల పరిస్థితి మరి అధ్వాన్నంగా తయారైంది. ఉన్న కాస్త పొలంలో అప్పుచేసి నాట్లు వేయగా ఇప్పుడు అదిలోని సమస్యలు ఎర్పడడంతో ఎమి చేయాలో అర్థం కానీ పరిస్థితి నెలకొందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ముందస్తుగా వేసిన వరి పంట పై అధిక ప్రభావం**

ముందస్తుగా నాట్లు వేసిన రైతులకు చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో వేసిన వరి వారం పది రోజుల్లో పూర్తిగా ఎర్రగా మారి చనిపోయింది. ఉష్ణోగ్రతలు రాత్రి పూట బాగా పడిపోవడంతో పాటు మంచు ఎక్కువగా కురవడంతో వరి మొక్క మంచు చలి తీవ్రతను తట్టుకోలేక వాడిపోతుందని చలి తీవ్రతకు ఒక పక్క పొలాలు దెబ్బతింటుండగా మరో వైపు మొగి పురుగు అశించి వరిలో మొగిని తినేస్తుండడంతో మొక్క వెంటనే చనిపోతుందని పురుగు పచ్చదనం ఉన్న మొక్కను అశించి మొగిని తినేసి మరో మొక్కకు పాకుతుండడంతో వారం రోజుల వ్యవధిలో మొత్తం పొలం వ్యాప్తించి పంట చేను మొత్తం నషించిపోతున్నాయని పురుగు మందులు పిచికారీ చేసినా ఫలితం ఉండటం లేదని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై రైతుల అసంతృప్తి**

వరి సాగు చేస్తున్న రైతుల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని అధికారుల తీరుపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అధికారులు కేవలం రైతులల భూముల్లో ఎంత విస్తీర్ణంలో ఏయే పంటలను సాగు చేస్తున్నరె వివరాల నమోదు చేయడానికి మాత్రమే గ్రామాల్లోకి వస్తున్నారని అదీ రోడ్డు ఇరువైపుల ఉన్న భూముల్లో సాగు చేస్తున్న పంటలను పరిశీలించినట్లు ఫోటోలు దిగి పై అధికారులకు నివేదికలు అందిస్తున్నారని రైతులు అరోపిస్తున్నారు. మూడు లేదా నాగులు గ్రామాలకు కలిపి ఒక రైతు వేదికను ఎర్పాటు చేయగా పూర్తిస్థాయిలో రైతులు పాల్గొనలేకపోతున్నారని..అవగాహన సదస్సులను రైతు వేదికల్లో కాకుండా ఒక్కో గ్రామాల్లో ఒక్కో రోజు కేటాయించి రైతులకు అవగాహన కల్పించి అదుకోవాలని రైతులు కోరుతున్నారు.

# నర్సాపూర్‌లో నల్లపోచమ్మకు ఘనంగా లక్ష పుష్పార్చన

**నర్సాపూర్, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీశీతలామాత(నల్లపోచమ్మ) ఆలయ 7 వ వార్షికోత్సవంలో భాగంగా బుధవారం ప్రత్యేక పూజలు, లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు నిర్వహించడం జరిగింది. మున్సిపల్ ఛైర్మన్ మురళీయాదవ్ ఉత్సవాలకు హాజరై అమ్మవారికి పూజలుచేశారు. పూజా కార్యక్రమాలను పురోహితులు హరికృష్ణశర్మ, హరి ప్రసాద్‌శర్మ మంత్రోచ్ఛరణల మధ్య జరిగాయి. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఫైడి శ్రీధర్‌గుప్త ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలకు నర్సాపూర్ పట్టణ ప్రజలతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. కాగా ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత, శివ్వంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఈసందర్భంగా ఆలయ నిర్వాహకులు గంగధర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ వార్షికోత్సవ ఉత్సవంలో నిర్వాహకులు హన్మంతు వెంకట రమణారావు, చౌటి జగదీశ్వర్, దండు దశరథ, ఆశన్నోల్ల శ్రీశైలం యాదవ్, ఎల్లపురం శ్రీనివాస్, ఎద్దు మల్లేష్ యాదవ్, చింతకుంట శ్రీనివాస్, బ్రాహ్మణపల్లి ఆనంద్, లింగాపూర్ మాజీ సర్పంచ్ కిషన్‌నాయక్, ఆంజనేయులు, పెద్దపులి సతీష్ శంకర్, సంతోష్, మహేశ్ లు తదితరులు పాల్గొన్నారు.


శ్రీశీతలామాత నల్లపోచమ్మను దర్శించుకున్న బండారి గంగాధర్ తదితరులు


ఎన్టీఆర్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

### పేదల సంక్షేమానికి పాటు పడిన నేత స్వర్గీయ ఎన్టీఆర్

**కొమురవెల్లి, జనవరి 18, ప్రభాతవార్త :** పేదల సంక్షేమంతో పాటు ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి మాజీ సిఎం ఎన్టీఆర్ ఎనలేని కృషి చేశారని టిడిపి మండల అధ్యక్షులు రాములుచారి అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఎన్టీఅర్ 27వ వర్ధతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి అయన చేసిన కృషి మరలేనివన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా ఎన్టీఆర్ 27వ వర్ధంతి వేడుకలు


ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నేతలు

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలు హుస్నాబాద్ టిడిపి ఇంచార్జి బత్తుల శ్రీనివాస్ ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్య క్రమంలో మండల అధ్యక్షులు మామిడి తిరుపతి, కార్యదర్శి బత్తుల శంకర్, నాయకులు పెరుమాండ్ల మల్లాగౌడ్,ఆకుల వెంకటేష్, ఎండి హసన్, కొమ్ముల సుభాష్, చల్లం వీరయ్య, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

### కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి


తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**కొమురవెల్లి, జనవరి 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామంలో 1999 సర్వే నంబరు 213ఎలో ఇళ్లు లేని పేదలకు ప్రభుత్వం రెండు ఎకరాల 20 గుంటల భూమిని ప్లాట్లు చేసి పట్టాలు ఇచ్చిన పేదల భూములను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట అందోళన చేసిన వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఐనాపూర్‌లో కొంత మంది వ్యక్తులు అక్రమంగా పేదలకు కేటాయించిన భూములను దొంగ చాటున పట్టా చేసుకుని లాక్కుంటున్నారని తెలిపారు. పేదలకు కేటాయించిన భూమి లాక్కుంటున్న వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమంగా ధరణిలో చేసుకున్న పట్టాను రద్దు చేయాలన్నారు. ప్రభుత్వం పేదల స్థలాలలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు దాసరి కళావతి, శెట్టిపల్లి సత్తిరెడ్డి, రాళ్లబండి శశిధర్, చెరుకు రమణారెడ్డి,తాడూరి రవీందర్, తేలు ఇస్తారి,సనాది భాస్కర్, ఉల్లంపల్లి సాయిలు, వేములవాడ ప్రమీల, ఉల్లంపల్లి నరసవ్వ, సునీత, లక్ష్మీనర్సవ్వ, నాగవ్వ, విజయలక్ష్మి, నవిత, కళావతి, చంద్రభూషణం, రాములు, భూమయ్య, సాయిబాబా పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి పరామర్శ

**మిరుదొడ్డి, జనవరి 18, ప్రభాతవార్త :** అక్బర్‌పేట-భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం గుండెపోటుతో పాపని స్వామి మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య బుధవారం బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఉమారాణి బాలాగౌడ్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు అయితం శ్రీనివాస్, రాచకొండ రంజిత్, పాపని సందీప్, వెంకటేష్, రమేష్, రవి, లోకేష్, సత్యనారాయణ,నారగౌడ్ తదితరులు ఉన్నారు.

### మృతుల కుటుంబాలను పరామర్శించిన నర్సారెడ్డి

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం కొడకండ్ల గ్రామానికి చెందిన తుప్పది చిన్నమల్లయ్య, క్యాసారం గ్రామానికి చెందిన మంగలి ఎల్లయ్యలు మృతిచెందగా వారి కుటుంబాలను బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం గత 15 రోజుల క్రితం రిమ్మనగూడ గ్రామానికి చెందిన మన్నెం లచ్చమ్మ మృతిచెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పిసిసి కార్యదర్శి నాయిని యాదగిరి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొనగారి రాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్, రిమ్మనగూడ గ్రామ సర్పంచ్ వెంకట్‌గౌడ్, కొడకండ్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు అంజియాదవ్, మహేందర్‌రెడ్డి, సుదర్శన్, క్యాసారం మైనార్టీ నాయకులు బాబా, మల్లారెడ్డి ఉన్నారు.

### రెడ్డిల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**-రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు మాధవరెడ్డి**

**గజ్వేల్, జనవరి 18 (ప్రభాతవార్త):** రెడ్డిల సంక్షేమానికి కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉమ్మడి జిల్లాలతో పాటు హైద్రాబాద్ చుట్టుపక్కల వంద రోజులలో 12 సభలు నిర్వహిస్తున్నట్లు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టంగారి మాధవరెడ్డి, జాగృతి వ్యవస్థాపక సభ్యులు మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో జాలిగామ ఎంపిటిసి రాజిరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డిల ఆత్మీయ సభ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షుడు బుట్టంగారి మాధవరెడ్డి మాట్లాడుతూ ఫిబ్రవరి 5వ తేదీన నిర్వహించే రెడ్ల ఆత్మీయ మహాసభను జయప్రదం చేయాలన్నారు. రాష్ట్రంలో రెడ్లలో సైతం ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడి ఉన్నారని, రెడ్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటుచేస్తే ఆర్థికంగా, సామాజికంగా బలపడతార న్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు గతంలో రెడ్ల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని చెప్పి ఇంతవరకు అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. కార్యక్రమంలో రెడ్డి జాగృతి అధ్యక్షుడు ఉప్పల్‌రెడ్డి, సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు సుంకటి నర్సింహారెడ్డి, గజ్వేల్, సిద్దిపేట అధ్యక్షులు నర్సింహారెడ్డి, తిమ్మపల్లి సర్పంచ్ రాజిరెడ్డి, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకన్న నర్సింహ్మారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజిరెడ్డి, మహిళా నాయకురాలు బాల్‌లక్ష్మి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నర్సింహ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, సిహెచ్.అంజిరెడ్డి, ఎం.శ్రీకాంత్‌రెడ్డి, జాన్‌రెడ్డి, సిహెచ్.కొండల్‌రెడ్డి, ఎం.బాలకృష్ణారెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాధవరెడ్డి

